ప్రజాశక్తి

శనివారం 10 ఆగస్టు 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

జెండా ఊపి కొత్త బస్సులను ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని ఆర్టీసీ డిపోలో శుక్రవారం ఆయన ఐదు నూతన బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో తమ ప్రభుత్వం ఆర్టీసీ బలోపేతానికి, కార్మికుల సంక్షేమానికి కషిచేసిందన్నారు. అయితే గత ప్రభుత్వం ఆర్టీసీ విలీనం పేరుతో అప్పులపాలు చేసిందన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం రాగానే ఆర్టీసీని బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి అనేక చర్యలు చేపట్టారన్నారు. ఇచ్చిన హామీ మేరకు త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1500 కొత్త బస్సులు ఆర్టీసీకి ఇవ్వాలని లక్ష్యంతో మొదట విడతలో 200 బస్సులు వచ్చాయని, వీటిలో 5 బస్సులు మచిలీపట్నం డిపోకు వచ్చాయని తెలిపారు. మచిలీపట్నంలో మురుగు నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఆర్టీసీ డిపోలో ప్రయాణీకుల సౌకర్యాలు మెరుగుపరిచేందుకు, ప్రజల డిమాండ్ ఉన్న ప్రాంతాలకు సర్వీసులు ఏర్పాటు చేసేందుకు కషి చేస్తామన్నారు. శుక్రవారం ప్రారంభించిన బస్సుల్లో 2 బస్సులు స్టార్ లైనర్లు బెల్ సర్వీసులు కాగా, 3 బస్సులు విజయవాడకు నాన్ స్టాప్ సర్వీసులుగా నడపనున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి వాణిశ్రీ, మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, స్థానిక నాయకులు బండి రామకష్ణ, కుంచే నాని, జడ్‌పిటిసి మాజీ సభ్యులు లంకె నారాయణ ప్రసాద్, మాజీ ఎఎంసి చైర్మన్ గోపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్విట్ కార్పొరేట్‌ను బహిష్కరిద్దాం

నిరసనల్లో నేతల పిలుపు

విజయవాడలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న వై.కేశవరావు

గన్నవరంలో నిరసన తెలుపుతున్నదృశ్యం

దేశ సంపదను, సహజ వనరులను కొల్లగొడ్తూ దేశాన్ని పట్టిపీడిస్తున్న బహుళజాతి కంపెనీలను తరిమికొట్టి, వ్యవసాయాన్ని కాపాడుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. స్వాతంత్రోద్యమంలో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమ స్పూర్తితో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యాన శుక్రవారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో పలుచోట్ల 'క్విట్ కార్పొరేట్' కార్యక్రమాలు జరిగాయి. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ, తిరువూరు, నందిగామ, ఎ.కొండూరు, కంచికచర్ల, జగ్గయ్యపేట, కొండపలి, మైలవరం, కృష్ణాజిల్లా మచిలీపట్నం, ఉయ్యూరు, చల్లపల్లి, ఉంగుటూరు, బంటుమిల్లి, పామర్రు, గుడివాడ, గన్నవరం, హనుమాన్‌జంక్షన్లలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దేశం నుంచి బ్రిటిష్ పాలకులను తరిమికొట్టేందుకు ఆగస్టు 9న క్విట్ ఇండియా నిర్వహించామని, అదే రోజైన ఇప్పుడు మన దేశం నుంచి విదేశీ, స్వదేశీ కార్పొరేట్, బహుళ జాతి కంపెనీలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని శాసిస్తూ కంపెనీల అనుకూల చట్టాలని ప్రభుత్వాలు మార్చటాన్ని తప్పు పట్టారు. పారిశ్రామిక రంగంలో 42 కార్మిక చట్టాలు రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ల విధానాలను తీసుకురావటాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

పేదల పక్షపాతి బుద్ధదేవ్

- సంతాప సభల్లో సిపిఎం నేతలు

ప్రజాశక్తి - విజయవాడ : కమ్యూనిస్టు యోధులు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రులు జ్యోతిబాస్, బుద్ధదేవ్ భట్టాచార్య కడవరకు పేదలకు అండగా నిలిచి పాలన సాగించారని సిపిఎం నేతలు కొనియాడారు. బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య సంతాప సభలు శుక్రవారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో పలుచోట్ల నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ, కొండపల్లి, విస్సన్నపేట, ఎ.కొండూరు, తిరువూరు, జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా గన్నవరం, తాడిగడప, ఉంగుటూరు, గుడివాడల్లో జరిగిన కార్యక్రమాల్లో నేతలు మాట్లాడారు. విజయవాడ గవర్నర్‌పేటలోని శ్రీశ్రీభవన్‌లో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు అధ్యక్షతన

(మిగతా 2లో)

విజయవాడలో బుద్ధదేవ్‌కు నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు డి.వి.కృష్ణ, డి.కాశీనాథ్ తదితరులు



హనుమాన్‌జంక్షన్లో

ఎన్‌టిఆర్ గృహాల బిల్లులు వచ్చేదెప్పుడో?

- ఆరేళ్లుగా లబ్ధిదారులు ఎదురుచూపు
- 9,792 మందికి రూ.29.49 కోట్లు పెండింగ్
- అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

హౌసింగ్ స్కీంల అమలులో ప్రభుత్వాలు అనుసరించే విధానాలు లబ్ధిదారులకు శాపంగా మారుతున్నాయి. స్కీంల ద్వారా సొంతింటి కలను నెరవేర్చుకుందామనుకునే లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో విడుదల కాకపోవడంతో అప్పుల పాలవుతున్నారు. 2017-19 మధ్య మొదలైన ఎన్‌టిఆర్ హౌసింగ్ స్కీంలో గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులను పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లం అవుతుంది.

కృష్ణా జిల్లాలో 2017-19 మధ్య ప్రారంభమైన ఎన్‌టిఆర్ హౌసింగ్ స్కీం కింద 9,792 మంది గృహాలు నిర్మించుకున్నారను. వీరికి రూ.29 కోట్లా 49 లక్షల 61 వేల బిల్లుల చెల్లింపులో అప్పటి టిడిపి ప్రభుత్వం జాప్యం చేసింది. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం గృహ నిర్మాణాల్లో అవినీతి జరిగిందని చెప్పి లబ్ధిదారుల సర్వే పేరుతో కాలయాపన చేసింది. అంతేగాక లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయలేదు. దీంతో గృహాలు నిర్మించుకునేందుకు వారు చేసిన అప్పులకు వడ్డీలు పెరిగి రెట్టింపయ్యాయి. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న దానికి, వాస్తవ వ్యయానికి పొంతన లేకుండా ఉంటోంది. ప్రభుత్వం నిర్దేశించిన ప్రామాణికాల ప్రకారం 430 చదరపు అడుగుల్లో ఒక ఇల్లు నిర్మించాలన్నా కనీసం రూ.5 లక్షలపైగానే వ్యయం అవుతోంది. ప్రభుత్వం లబ్ధి చేకూర్చేది రూ.1.80 లక్షలు మాత్రమే. ఈ కొంత భారమైనా తగ్గుతుందని ప్రభుత్వ స్కీంలకు దరఖాస్తు చేసుకుంటున్నారు. ఎంపికైన లబ్ధిదారులు అప్పులు చేసి ఇల్లు నిర్మించుకుంటున్నారు. ఈ క్రమంలో 2018-19 మధ్య గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు చెల్లించాల్సిన బిల్లులపై నూతనంగా అధికారం చేపట్టిన టిడిపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కూడా స్పష్టత ఇవ్వడంలేదు. దీంతో లబ్ధిదారులు బిల్లుల కోసం అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

మండలాల వారీగా పెండింగ్ బిల్లులు

మండలం	లబ్ధిదారులు	పెండింగ్ బిల్లు
బంటుమిల్లి	534 మంది	రూ.161.44 లక్షలు
బాపులపాడు	839 మంది	రూ.261.39 లక్షలు
గన్నవరం	488 మంది	రూ.190.32 లక్షలు
గుడ్లవల్లేరు	520 మంది	రూ.141.77 లక్షలు
గూడూరు	352 మంది	రూ.102.47 లక్షలు
కంకిపాడు	370 మంది	రూ.111.84 లక్షలు
కోడూరు	386 మంది	రూ.131.17 లక్షలు
కృత్తివెన్ను	541 మంది	రూ.167.76 లక్షలు
మచిలీపట్నం	637 మంది	రూ.164.51 లక్షలు
మోపిదేవి	360 మంది	రూ.103.31 లక్షలు
మొవ్వ	391 మంది	రూ.128.90 లక్షలు
పామర్రు	343 మంది	రూ.114.25 లక్షలు
పెడన	406 మంది	రూ.118.15 లక్షలు
ఉంగుటూరు	523 మంది	రూ.161.57 లక్షలు
అవనిగడ్డ	325 మంది	రూ.98.03 లక్షలు
చల్లపల్లి	350 మంది	రూ.94.92 లక్షలు
ఘంటసాల	302 మంది	రూ.80.25 లక్షలు
గుడివాడ	243 మంది	రూ.69.61 లక్షలు
నాగాయలంక	320 మంది	రూ.98.18 లక్షలు
నందివాడ	274 మంది	రూ.74.73 లక్షలు
పమిడిముక్కల	317 మంది	రూ.97.23 లక్షలు
పెదపారుపూడి	153 మంది	రూ.40.21 లక్షలు
పెనమలూరు	314 మంది	రూ.82.94 లక్షలు
తోట్లవల్లూరు	255 మంది	రూ.73.41 లక్షలు
ఉయ్యూరు	249 మంది	రూ.71.20 లక్షలు
మొత్తం	9,792 మంది	రూ.294.96 లక్షలు

వయనాడ్ బాధితులకు అండగా చిన్నారులు

విరాళంగా కిడ్డీ బ్యాంక్ నగదు

ప్రజాశక్తి - తిరువూరు : కేరళలోని వయనాడ్ విపత్తు బాధితులను ఆదుకునేందుకు చిన్నారులు ముందుకొచ్చారు. కిడ్డీ బ్యాంక్‌లో దాచుకున్న రూ.1600 నగదును సిపిఎం నాయకులకు అందజేశారు. బాధితులకు అండగా తాము సైతం అంటూ ముందు కొచ్చిన ఆ చిన్నారులను సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్ అభినందించారు. వయనాడ్ బాధితులకు సిపిఎం నాయకులు, కార్యకర్తలు తిరువూరు పట్టణంలో

విరాళాలు సేకరిస్తున్నారని సోషల్ మీడియాలో వచ్చిన సమాచారాన్ని రాజుపేటకు చెందిన చోటు కార్ కన్సల్టెన్సీ నిర్వాహకులు షేక్ మహ్మద్ కుమార్తె అయిన తొమ్మిదేళ్ల ఆయిషా, ఆరేళ్ల కుమారుడు అయాన్ తెలుసుకుని సిపిఎం నాయకులకు ఫోన్ చేశారు. తమ అవసరాలకోసం కిడ్డీ బ్యాంక్‌లో దాచుకున్న సొమ్మును విపత్తు బాధితులకు ఇచ్చిన ఆయిషా, అయాన్‌లను నాగేంద్రప్రసాద్ అభినందించారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు పంతంగి శ్రీనివాసరావు, ఆకుల రవి, మోటూరు చింతయ్య, కోడే రాంబాబు, మంగళగిరి తిరుపతిరావు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబుకు కలెక్టర్ సృజన స్వాగతం

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. ఆయనకు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన స్వాగతం పలికారు.

పేదల పక్షపాతి బుద్ధదేవ్

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన కార్యక్రమంలో పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ మాట్లాడుతూ...ఉపాధ్యాయుని స్థాయి నుండి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగినా చివరి వరకు బుద్ధదేవ్ అత్యంత నిరాడంబర జీవితాన్ని గడిపారని గుర్తు చేశారు. తద్వారా అందరికీ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ చట్టం అమలు, భూపంపిణీ, రైతు, కార్మిక చట్టాలను అమలు చేస్తూ బెంగాల్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేశారన్నారు. పేదలకు భూపంపిణీ చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ బుద్ధదేవ్ భట్టాచార్య 11 ఏళ్లపాటు సిఎంగా ఉన్నా వ్యక్తిగత ఆస్తులు సంపాదించుకోకుండా అత్యంత నిరాడంబరంగా జీవించారని కొనియాడారు. 2010లో విజయవాడలో జరిగిన పార్టీ ఆల్ ఇండియా విస్తృత స్థాయి సమావేశాలకు హాజరైన బుద్ధదేవ్... సిఎంగా కాకుండా అందరితోపాటు ఓ సామాన్య ప్రతినిధిలా నడుచుకుని నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారన్నారు. ముందుగా బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోటా కళ్యాణ్, కమిటీ సభ్యులు పి.కృష్ణ, ఎ.కమల తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

ఎపిఎస్‌పిఎఫ్ అధిపతి డాక్టర్ సిఎం త్రివిక్రమ్

ప్రజాశక్తి-విజయవాడ : సిబ్బంది అందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ సెక్యూరిటీని బలోపేతం చేయాలని ఎపి ప్రత్యేక రక్షణ దళం (ఎపిఎస్‌పిఎఫ్) సంస్థ అధిపతి డాక్టర్ సిఎం త్రివిక్రమ్ అన్నారు. హెడ్‌కానిస్టేబుల్స్, ఎ.ఎస్ఐ, ఎస్ఐ, ఇనిస్పెక్టర్, అసిస్టెంట్ కమాండెంట్‌లుగా పదోన్నతి పొందిన 65 మంది సిబ్బందితో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ సిఎం త్రి విక్రమ్ మాట్లాడారు. పదోన్నతి పొందిన సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. ఎపి సెక్రటేరియట్, ఎపి హైకోర్టు, ఎయిర్‌పోర్టు, టిటిడి తిరుమల, శ్రీశైలం డ్యామ్ అండ్ పోలవరం ప్రాజెక్టు, ఎపి జెన్కో, వివిధ సంస్థలలో ఎపిఎస్‌పిఎఫ్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ భద్రత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. ఫోర్స్ అభివృద్ధి కోసం ప్రభుత్వానికి పలు ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా హెడ్ క్వార్టర్స్ బిల్డింగ్, ఒక

ట్రైనింగ్ సెంటర్‌ను నిర్మించడానికి గన్నవరం సమీపంలో ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించినందున , వాటి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం యూనిట్, జోనల్ హెడ్ క్వార్టర్స్ , ఆఫీసు బిల్డింగ్స్, శిక్షణా కేంద్రాలను నెలకొల్పడానికి కృష్ణా, తిరుపతి, కర్నూల్, జిల్లాలో మూడు నుంచి ఐదు ఎకరాల స్థలం కేటాయించినట్లు తెలిపారు. నెల్లూరు, కడప, ఈ స్ట్ గోదావరి, కాకినాడ, అనంతపురం, అనకాపల్లి ఇజల్లాల్లో ప్రభుత్వం స్థలం కేటాయించడానికి సంబంధిత రెవెన్యూ కార్యాలయాల్లో పైల్స్ ప్రాసెస్‌లో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐజి బివి రామిరెడ్డి, ఎపిఎస్‌పిఎఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

15న అన్న క్యాంటీన్ల ప్రారంభానికి ఏర్పాట్లు

కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి - విజయవాడ : నిరుపేదలకు తక్కువ ధరకే భోజనాన్ని అందించే అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. ఈనెల 15న రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను లాంఛనంగా ప్రారంభించనున్న దృష్ట్యా నగరంలో ప్రారంభించే అన్న క్యాంటీన్ల నిర్వహణ పనులను రేపటికల్లా పూర్తి చేసి సిద్ధం చేయాలన్నారు. దీనిలో భాగంగా వన్‌టౌన్ గాంధీ పార్కు వద్ద, అలంకార్ ధర్నాచౌక్ వద్ద అన్న క్యాంటీన్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ సృజన, నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యాన చంద్ర, ఆర్‌డివో బిహెచ్ భవానీ శంకర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ల ద్వారా నిరుపేదలకు నాణ్యమైన ఆహారాన్ని ఐదు రూపాయలకు అందించనున్నారన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టే ఉద్దేశంతో అన్న క్యాంటీన్లు ప్రారంభించనున్నామన్నారు. క్యాలిటీ, క్యాంటిటీ విషయంలో రాజీపడకుండా నాణ్యమైన ఆహారాన్ని అందించే విధంగా సిద్ధం చేయాలన్నారు. ప్రతి రోజు ఉదయం ఆల్ఫాహారంతోపాటు మధ్యాహ్నం, రాత్రి

భోజనం మూడుపూటలా అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు రూ.15 రూపాయలకే లభ్యం కానుందన్నారు.

ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ : యుద్ధాలను నివారించి, ప్రపంచ మానవాళి వికాసానికి ఐక్యరాజ్యసమితి కషి చేయాలని ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాగితాల రాజశేఖర్ సూచించారు. 1945 మొదటి ప్రపంచ యుద్ధం కాలంలో జపాన్ దేశంలోని హిరోషిమా, నాగసాకి నగరాలపై అమెరికా అణు బాంబులు వేయడంతో లక్షలాది మంది ప్రజలు మత్యువాత పడ్డారని గుర్తుచేశారు. ఆ ఘటన ఇప్పటికి ఎనభై ఏళ్ళు దాటిన తర్వాత కూడా అక్కడి ప్రజల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. మళ్లీ మూడో ప్రపంచ యుద్ధం వస్తే ప్రపంచం అతలాకుతలం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాగసాకి డే సందర్భంగా శుక్రవారం ఇస్కఫ్, అయిప్సో ఆధ్వర్యంలో స్థానిక గోవిందరాజులు మున్సిపల్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణ నుండి స్థానిక మున్సిపల్ కార్యాలయ సర్కిల్ 3 వరకు బ్యానర్, ప్లకార్డులు పట్టుకుని ప్రదర్శన నిర్వహించారు. యుద్ధాలు వద్దు- శాంతి కావాలి, అణు ఆయుధాలు వద్దు -అన్నం వస్త్రాలు కావాలి, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అంటూ నినాదాలు చేశారు. జిల్లా అధ్యక్షులు పరుచూరి అజయ్ కుమార్, కార్యదర్శి మోతుకూరి అరుణ కుమార్ మాట్లాడుతూ పాలస్తీనా, ఇజ్రాయుల్, ఉక్రెయిన్, రష్యా దేశాల మధ్య యుద్ధం నివారించడానికి కషి చేయాలన్నారు. అన్ని దేశాల మధ్య వాణిజ్య శాంతి స్నేహ సహకారం అవసరమన్నారు. మానవత సంస్థ చైర్మన్ వేమూరు బాబురావు మాట్లాడుతూ యుద్ధాల వల్ల పేదరికం ఆర్థిక సంక్షోభం తలెత్తుతుందని, ధరలు పెరిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల హెచ్ఎం మురాల శ్రీనివాసరావు, వ్యాయామ అధ్యాపకులు డి.రమేష్ బాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు 'అమ్మ' ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ దత్తత తీసుకున్న మొఘల్రాజపురంలోని బోయపాటి శివరామకష్ణయ్య మున్సిపల్ కార్పొరేషన్ స్కూలులో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహనరావు ప్రారంభించారు. అమ్మ సంస్థ సామాజిక సేవను ఎంఎల్‌ఎ గద్దె కొనియాడారు. విద్యార్థులకు చదువులతోపాటు మంచి ఆరోగ్యం అవసరమన్నారు. ఎన్‌ఆర్ఐ మెడికల్ అకాడమీ అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధనరావు, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంటు ప్రొఫెసర్ లక్ష్మి చౌదరి ఈ శిబిరాన్ని నిర్వహించారు. సుమారు వెయ్యి మందికి చెవి, ముక్కు, గొంతు, నేత్ర, చర్మ, గైనిక్, జనరల్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సుంకర చంద్రశేఖర్, కోశాధికారి అన్నే శ్రీనివాసరావు, పూర్వ అధ్యక్షులు బొబ్బా నారాయణరావు, యార్లగడ్డ సబ్బారావు పాల్గొన్నారు.

36 మందికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : మద్యం సేవించి వాహనాలు నడిపిన 36 మందికి న్యాయమూర్తి జైలు శిక్ష, జరిమానా విధించారు. 6వ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం మొత్తం 36 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని రైల్వే కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి ఆర్.వి.శర్మ 36 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు.

IN THE COURT OF THE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION) AT GUDIVADA.

E.P.No.58/2020 in O.S.No.161/2018

Between:
Nadella Ajay ...D.H.R/Plaintiff
And
1.Potluri Seetha
2.Tatineni Padmaja
3.Potluri Sudha Rani, W/o Kiran, Hindu, Age above 38years, House Wife, R/o Plot No.507, Ganesh Harmony, Teachers Colony, By Pass Road, Gudivada, Krishna District.
...JDR3/3RD Defendant

పై నెంబరు E.P లో J.D.R3/3RD Defendantకి శ్రీ కోర్టు వారు ప్రత్యేమ్నయ ఉత్తర్వులు (Substituted Service) ఇచ్చినందున పై నెంబరు E.Pలో ఏదైన ఆక్షేపములు యున్నయెడల ది.27-08-2024వ తేదీన ఉదయం 10-30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షములో తీర్మానించబడును.

Adjournment Date:27-08-2024

**Kambhampati Ravi,
Advocate, Gudivada,
Cell No.9885074158.**

గిరిజనుల సంక్షేమాభివృద్ధికి కృషి : కలెక్టర్

ప్రజాశక్తి- కలక్టరేట్ (కష్ణా) : జిల్లాలోని గిరిజన వర్గాలకు అన్ని విధాలుగా ఆసరాగా నిలబడి వారి సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్లోని మీకోసం సమావేశపు మందిరంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని గిరిజనుల సంక్షేమ అభివద్ధికి కషిచేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు, ఏకలవ్యుడు, సేవాలాల్ మహారాజ్, చెంచులక్ష్మి, వెన్నెలగంటి రాఘవయ్య చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమ అభివద్ధికి ఎంతో కట్టుబడి ఉందన్నారు. చదువు ఒకటే మనిషి స్థితిగతులను మార్చగలవని, గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు వద్ధిలోనికి రావాలని కోరారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ గిరిజనులపై ఎలాంటి నేరాలు జరిగిన కఠిన చర్యలు తీసుకుంటామని, వారికున్న సమస్యలను ఎలాంటి సంకోచం లేకుండా తన దష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కరించి వారికి పూర్తి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం కలెక్టర్ 10 మంది గిరిజన లబ్ధిదారులకు హౌసింగ్ స్కీమ్ కోసం రూ.6.3 లక్షల చెక్కును అందించారు. అదేవిధంగా

మహిళలకు చెక్కు అందిస్తున్న దృశ్యం

ప్రభుత్వ గిరిజన పాఠశాలల్లో చదువుకుంటూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిఆర్ఓ శ్రీదేవి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి బి. ప్రకాశరావు, గిరిజన కళాశాల ప్రిన్సిపాల్ కె కష్ణమోహన్, పర్యాటక శాఖ అధికారి జి.రామ లక్ష్మణరావు, నూజివీడు ట్రిపుల్ ఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్ జ్యోతి లాల్ నాయక్, గిరిజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమోద్ కుమార్ ను అభినందిస్తున్న అధ్యాపక బృందం

విజయక్రాంతి కళాశాల విద్యార్థికి అభినందనలు

ప్రజాశక్తి-చల్లపల్లి : కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగిన 16వ సౌత్ జోన్ నేషనల్ త్రో బాల్ ఛాంపియన్ షిప్ 2024-2025లో ఆంధ్ర ప్రదేశ్ త్రో బాల్ జట్టులో స్థానిక విజయ క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థి జనుముల ప్రబోధ్ కుమార్ ఉత్తమ ప్రతిభ కనపరిచారు. ఈ మేరకు శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ దుట్టా శివరామ ప్రసాద్, పిఈటి కొడాలి ప్రేమ్ బాబు అధ్యాపక సిబ్బంది పాల్గొని ప్రబోధ్‌కుమార్‌ను అభినందించారు.

విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి-గన్నవరం : క్రీడలతో మార్పు అనే నినాదంతో హెచ్. సి. యల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కేసరపల్లి జడ్‌పి హైస్కూల్ వారి సహకారంతో శుక్రవారం స్వాతంత్య దినోత్సవ వేడుకలకు స్వాగతం పలుకుతూ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. హెచ్‌సియల్ ప్రాంతీయ మేనేజర్ బి. శ్రీనివాసరావు జాతీయ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. విద్యార్థులు జాతీయ జెండా చేతబూని భారత మాతా కు జై అంటూ నినాదాలు చేస్తూ గ్రామ ప్రధాన వీధులలో తిరిగారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నరేష్ పర్యవేక్షించగా స్పోర్ట్స్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ బొమ్మదేవర సత్యనారాయణరావు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు శ్రీదేవి, బ్రహ్మారెడ్డి, జనంజన రాజు, గోపి, మల్లికహాజరైయ్యారు.

ఇద్దరు సిఐలు బదిలీ

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : బందర్ సబ్ డివిజన్ పరిధిలో ఇద్దరు సీఐలను బదిలీ చేస్తూ ఐజి అశోక్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్ టి ఆర్ జిల్లా తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్‌కె అబ్దుల్ నబీని కృష్ణాజిల్లా మచిలీపట్నం చిలకలపూడి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బదిలీ చేశారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సి హెచ్.సతీష్ కుమార్ వి ఆర్ కు,ఆర్ పేట సీఐగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ యాదవ్ ను కూడా వీఆర్ లో పెడుతూ ఉత్తర్వులు జారీ చేశారు. గుడివాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా చేస్తున్న కె.ఏసుబాబును ఆర్ పేట పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

పెదపారుపూడి ఎస్ఐ బాధ్యతల స్వీకారం

ప్రజాశక్తి-పెదపారుపూడి : పెదపారుపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ప్రవీణ్ కుమార్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పామర్రు పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. స్థానిక ఎస్సై జి రాజు ఆహ్వానించారు.

డ్రైనేజీలో పూడికతీత పనులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పట్టణ ప్రధాన డ్రైనేజీ ప్రక్షాళన పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం బస్టాండ్ వద్ద రోడ్ సైడ్ డ్రై న్ నెంబర్ వన్ నోటిఫైడ్, డ్రైనేజీ పూడికి తీత, ముళ్ళకంప పిచ్చి మొక్కల తొలగింపు పనులను పరిశీలించారు. బందులాయి చెరువు మీదుగా రత్నకోడు మేజర్ డ్రైనేజీ వరకు మూడు కిలోమీటర్ల పొడవైన ఈ ప్రధాన డ్రైనేజీ పూర్తిగా పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగిపోయి కూడిపోవడంతో నెలకొన్న సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అటు రైతులకు ఇటు అవనిగడ్డ ప్రజలకు ఉపయోగపడే ఈ డ్రైనేజీని అభివద్ధి చేస్తున్నట్లు బుద్ధ ప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్యే చొరవతో చేపట్టిన ఈ పనులను అవనిగడ్డ సబ్ డివిజన్ డ్రైనేజీ శాఖ ఇన్చార్జి డిఈ ఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఏఈఈ చిరంజీవి పర్యవేక్షించారు.

ఆటో అందిస్తున్న దృశ్యం

వికలాంగుడికి వైఎస్ఆర్ చారిటీస్ చేయూత

ప్రజాశక్తి-గన్నవరం : విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు పీఎస్ఆర్ కాలనీకి చెందిన వికలాంగుడైన షేక్ సుభానికి వైఎస్ ఆర్ చారిటబుల్ ద్వారా ఆటోను శుక్రవారం అందజేశారు. సుమారు రెండు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో కుడి కాలును కోల్పోయాడు. కాలును కోల్పోయిన సుభానికి భార్య ఇద్దరు ఆడపిల్లలు కాగా కుటుంబ యజమాని కాలు కోల్పోవడంతో కుటుంబ పరిస్థితి దీనంగా మారింది. తన పరిస్థితిని విజయవాడ రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లా ఆనంద్‌కు తెలియజేయగా, తక్షణం స్పందించి వైఎస్ఆర్ చారిటీస్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్ ద్వారా ఆటోను షేక్ సుభాని కు ఇచ్చి వికలాంగునికి జీవనోపాధి కల్పించారు. ఈ సందర్భంగా వై ఎన్ ఆర్ చారిటీస్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్ మాట్లాడుతూ పేద ప్రజలకు బతుకు భారం అయినప్పుడు, వారికి కష్టపడే ఆలోచన ఉన్నప్పుడు వారికి అన్ని విధాలుగా ఎల్లప్పుడూ వై ఎన్ ఆర్ చారిటీస్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కంకిపాడు : కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని మద్దూరు పెట్రోల్ బంకు వద్ద జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వణుకూరుకి చెందిన గద్దె శ్రీనివాస్ బైక్‌పై తోట్లవల్లూరు వెళ్తుండగా మద్దూరు పెట్రోల్ బంక్ వద్ద విజయవాడ వైపు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి శ్రీనివాస్‌ను ఢీకొంది. ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడంతో శ్రీనివాస్ అక్కడిక్కక్కడే మృతి చెందాడు. కంకిపాడు ఎస్ఐ సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నారు.

మృతుడు శ్రీనివాస్

అనారోగ్యంతో రాఘవయ్య మాస్టారు మృతి

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ పరిసర ప్రాంత ప్రజలకు రాఘవయ్య మాస్టారుగా చిరపరిచితులైన సజ్జా రాఘవరావు మాస్టారు(80) శుక్రవారం తుది శ్వాస విడిచారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన విజయవాడ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. రాఘవయ్య మాస్టారుగా గత ఐదు దశాబ్దాలుగా వివిధ ప్రైవేటు పాఠశాలల్లో వివిధ హెూదాల్లో పనిచేసి శుభోదయ విద్యా సంస్థను స్థాపించారు. ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన రాఘవయ్య మాస్టారుకు భార్య, ఇరువురు కుమారులు సజ్జ సునీల్ కుమార్, అనిల్ కుమార్‌లు ఉన్నారు. స్థానిక ఆర్టీసీ కాలనీలో గత 8 దశాబ్దాలుగా స్థిరపడ్డ రాఘవరావు మాస్టారు ఎందరికో మార్గదర్శకులుగా ఉన్నారు. ఆయన మరణం పట్ల పలువురు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శనివారం ఉదయం రాఘవయ్య మాస్టారు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

రాఘవయ్య (ఫైల్)

మాజీ ఎంపిపికి నివాళి

ప్రజాశక్తి-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, పెదపారుపూడి మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాములు పూల మాలలు వేసి శుక్రవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ కమిటీలో కాజా విజయలక్ష్మి ఒకరని అన్నారు. అప్పటినుండి తన మరణం వరకు పార్టీలోనే ఉంటూ అనేక రకాలుగా పార్టీకి సేవలు అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి తనయుడు కాజా లక్ష్మీ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, పాలడుగు రాణి, నిమ్మగడ్డ సుభద్ర, పార్వతి, పెదపారుపూడి గ్రామ సర్పంచ్ చప్పిడి సమీరా కిషోర్, నత్తావాణి పాల్గొన్నారు.

ఐటిఐ కళాశాల స్కిల్ హబ్ సందర్శన

ప్రజాశక్తి - గుడివాడ : అంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధి సంస్థ ఎండీ, సీఈఓ జి.గణేష్ కుమార్ శుక్రవారం ఉయ్యూరులోని ఎన్ఎసి ట్రైనింగ్ సెంటరు నందు ఏర్పాటు చేసిన స్కిల్ హబ్‌ను, అదేవిధంగా గుడివాడ కె.బి.ఆర్ ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాలలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్‌ను సందర్శించినట్లు జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నైపుణ్యాభివద్ధి సంస్థ ఎండీ, సీఈఓ గణేష్ కుమార్ స్కిల్ హబ్ లలో అందిస్తున్న కోర్సుల వివరాలను అడిగి తెలుసుకొని శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో మాట్లాడి అదేవిధంగా స్కిల్ హబ్స్ లలో అందిస్తున్న శిక్షణలు నాణ్యవంతంగా అందించే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నైపుణ్యాభివద్ధి అధికారి, కళాశాల ప్రిన్సిపల్‌కు పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.గౌరీ మణి, కళాశాల సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

బుద్ధదేవ్ భట్టాచార్యకు నివాళి

ప్రజాశక్తి-గన్నవరం : ప్రజాతంత్ర ఉద్యమ నేత, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి అమరజీవి బుద్ధదేవ్ భట్టాచార్య మృతిపై హనుమాన్‌జంక్షన్‌లో సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం విప్లవ జోహార్లు అర్పించారు. జంక్షన్ సెంటర్లో బుద్ధదేవ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు, తోట సాంబశివరావు, ముఠావర్కర్లు తదితరులు పాల్గొన్నారు. **పెనమలూరు :** పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచారి మృతికి సిపిఎం వైయస్సార్ తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని పోరంకి కార్యాలయంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నారివెంకటరావు ఎస్కే మస్తాన్ వలీ, వై సరళ కుమారి, వెంకటరమణ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు** బుద్ధదేవ్ భట్టాచార్య చిత్ర పటానికి ఉంగుటూరులోని స్థానిక మానికొండ సూర్యా వతి కార్యాలయంలో సిపిఎం మండల ఆద్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. **ప్రజాశక్తి - గుడివాడ :** అభ్యుదయ సినీ గేయరచయిత జాలాది రాజారావు తన రచనలతో ప్రజల హదయాలపై చేరుగని ముద్ర వేశారని పలువురు వక్తలు నివాళులర్పించారు. శుక్రవారం సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో స్థానిక సిఐటీయు కార్యాలయంలో జరిగిన జాలాది 92వ జయంతి సభకు సురేంద్ర అధ్యక్షత వహించారు. అలాగే 8వ తేదీన మరణించిన పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, బెంగాలీ రచయిత బుద్ధదేవ్ భట్టా చార్యకు కూడా సభ నివాళులర్పించింది. ఈసభలో సాహితీ ప్రియులు కె. సోమసుందర రావు, కోగంటి గాంధీ బాబు, దివ్వెల వెంకట నర్సయ్య, వై. కోటేశ్వరరావు, ఎ. వెంకటేశ్వర రావు, బి.వి. శ్రీనివాస్, జి. మాల్యాద్రి, బి. విశ్వేశ్వర రావు, ఆర్.సి.పి. రెడ్డి, జి. పీటర్,సుబ్బారావు, కిషోర్, కె. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరులో...

తాడిగడపలో...

గుడివాడలో...

బుద్ధదేవ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం సీనియర్ నేత బుద్ధదేవ్ భట్టాచార్యకు సిపిఎం నేతలు నివాళులర్పించారు. బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి కొండపల్లిలోని సిపిఎం కార్యాలయంలో కొండపల్లి టౌన్ కార్యదర్శి ఎం.మహేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కొండపల్లి సర్పంచ్ కొల్లి వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు ఇర్లా కొండలరావు, వి మురళీమోహన్, బి వెంకటేశ్వరరావు, షేక్ బాషా, కె కోటేశ్వరరావు, కె బేబీ సరోజిని, పి నవీన తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట:** స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం విస్సన్నపేట పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం, పులిబళ్ల ఏడుకొండలు, ధనలక్ష్మి, వినుకొండ శ్రీనివాసరావు, నక్క చిట్టిబాబు పాల్గొన్నారు. **ఎ.కొండూరు:** బుద్ధదేవ్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు శనగల రామకృష్ణారెడ్డి, మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు, నాయకులు పి.ఆనందరావు, అమ్మిరెడ్డి, చిర్రా కనకయ్య, డి.చినలక్ష్మారెడ్డి పాల్గొన్నారు. **తిరువూరు:** తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఎం సీనియర్ నాయకుడు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేంద్రప్రసాద్, నాయకులు పంతంగి శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వరరావు, ఎ.రవి, ఎస్వీ భద్రం, సప్పిడి సురేష్ పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు కోటా కృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, జగ్గయ్యపేట పట్టణ మండల కార్యదర్శి ఎస్.నాగమణి, నాయకులు కోట రవికుమార్, షేక్ గౌస్‌మియా పాల్గొన్నారు.

తిరువూరులో...

ఎ.కొండూరులో...

కొండపల్లి కమిషనర్‌ను కలిసిన సిపిఎం బృందం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి నూతన మున్సిపల్ కమిషనర్ బి.రమ్య కీర్తనను సిపిఎం బృందం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా కమిషనర్ వారికి రిటా నేర్పిన పాఠం అనే పుస్తకాన్ని బహుకరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు, మాజీ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వరరావు, షాబీ, సామాల వెంకట రావమ్మ, ఇర్లా కొండలరావు, నవీనా పాల్గొన్నారు

45వ డివిజన్ సమస్యలపై వినతి

ప్రజాశక్తి-భవానీపురం: స్థానిక 45వ డివిజన్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పశ్చిమ శాసనసభ్యులు వై.సుజనాచౌదరికి

45వ డివిజన్ జనసేన అధ్యక్షురాలు బొమ్ము గోవిందలక్ష్మి వినతిపత్రం సమర్పించారు. గురువారం 45వ డివిజన్‌లోని ఉర్దూ కాలేజీకి ఎమ్మెల్యే వచ్చిన సందర్భంగా డివిజన్ సమస్యలను విన్నవించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొమ్ము రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కృష్ణామిల్క్ యూనియన్ పాడి రైతులకు 2024-25వ ఆర్థిక సంవత్సరానికి మొదటి విడత బోనస్ పది శాతం

విడుదల చేశారు. అందులో భాగంగా నందిగామ జగ్గయ్యపేట పరిధిలోని 114 పాలకేంద్రాలల్లో పాలు పోసే పాడిరైతులకు 1.08 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు చిల్లకల్లు క్లస్టర్ మేనేజరు తుమ్మల యశ్వంత్ తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ తుమ్మల యశ్వంత్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కష్ణా మిల్క్ యూనియన్ పరిధిలో పాలు పోస్తున్న పాడిరైతులకు 13.5 కోట్ల రూపాయలు బోనస్‌ను విడుదల చేశారని చెప్పారు. **మైలవరం:** మండలంలోని కొత్తగూడెం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సంఘంలో పాల ఉత్పత్తిదారులకు శుక్రవారం బోనస్ పంపిణీ చేశారు. 209 మందికి సంఘం అధ్యక్షులు అప్పిడి సాంబిరెడ్డి బోనస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి రామకృష్ణారెడ్డి, వేతన కార్యదర్శి బీమవరపు వెంకటరెడ్డి, సిబ్బంది పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు. **తిరువూరు:** లక్ష్మీపురం పాల శీతల కేంద్రం సెంటర్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడత బోనస్ రూ.1.50 కోట్ల చెక్కులను పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం కార్యదర్శులకు మేనేజర్ సాంబశివమూర్తి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఉచిత పాస్‌పోర్ట్ మేళాకు విశేష స్పందన లభించింది. మైలవరం పరిసర ప్రాంత ప్రజలు 160 మంది ఉచితంగా పాస్ పోర్ట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఉదయం సర్వర్‌లో సాంకేతిక పరమైన సమస్యతో కొంత ఇబ్బంది కలిగినా మధ్యాహ్నం నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగంగా జరిగింది. ఉచిత పాస్ పోర్ట్ మేళ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు లియో గ్లోబల్ ఓవర్సీస్(విజయవాడ) మేనేజర్స్ అబ్బాయి చౌదరి, మల్లిక,కళాశాల యాజమాన్యానికి ప్రిన్సిపాల్ ఇళ్ల రవి అభినందనలు తెలియజేశారు. ఇంకా ఎవరైనా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే తమ పదవ తరగతి మార్కుల మెమో, ఆధార్ కార్డ్‌తో 7809955599 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

సహకార బ్యాంకు సేవలు మరింత చేరువ : సుజనా

బ్యాంకును ప్రారంభిస్తున్న సుజనా చౌదరి

ప్రజాశక్తి-భవానీపురం: విద్యాధరపురం 39వ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కనకమహాలక్ష్మి కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌ను పశ్చిమ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సుజనా మాట్లాడుతూ కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు పశ్చిమంలో స్థాపించడం సంతోషకరమన్నారు. చిన్న తరహా పరిశ్రమలు, మధ్యతరగతి ప్రజలకు తక్కువ వడ్డీకి రుణాలు అందించడంలో సహకార బ్యాంకులు చేరువుగా ఉంటాయన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు, స్థానిక ప్రజలు, సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంక్ చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు మాట్లాడుతూ తమ 32వ బ్రాంచ్‌ను విద్యాధరపురంలో ప్రారంభించడం శుభ పరిణామని, విశాఖలోని అక్కయ్యపాలెం ప్రధాన కార్యాలయంగా బ్యాంకింగ్ సేవలందిస్తున్న కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ అంచలంచెలుగా ఎదుగుతూ అనేక వేలమంది ఖాతాదారుల నమ్మకాన్ని పొందిందన్నారు. డిపాజిట్లపై అధిక వడ్డీని అందించడంతో పాటు తక్కువ వడ్డీకే బంగారు రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం, వైస్ చైర్మన్ గోలి రామకృష్ణ, సీఈవో కే శ్యామ్ కిషోర్, బ్రాంచ్ మేనేజర్ సత్యవతి, విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ గడ్డం బాల వెంకటరత్నం, నాయకులు ఎమ్మెస్ బేగ్, రేగళ్ళ లక్ష్మణరావు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

మహిళలు ఆర్థికంగా అభ్యున్నతి సాధించాలని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) అన్నారు. రోటరీ విజయవాడ మిడ్ టౌన్, మరియు రోటరీ విజయవాడ శ్రీ దుర్గ సంయుక్త ఆధ్వర్యంలో భవానీపురంలోని ఎన్డీయే కార్యాలయంలో శుక్రవారం వంద మందికి కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ రావూరి వెంకటసుబ్బారావు, చైర్మన్ గొడుగు కష్ణారెడ్డి, గుడిపాటి కిషోర్, కె.వి శ్రీనివాసరావు, స్మార్ట్ ఆంధ్ర ఫౌండేషన్ శివశంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బాలలకు శిక్షణనిచ్చి తీర్చిదిద్దాలి

తెలిసీ, తెలియక చేసిన తప్పులకు జువైనల్ హోమ్‌లో ఉన్న చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తానని సుజనా చౌదరి అన్నారు. ప్రభుత్వ బాలుర పరిశీలన గృహాన్ని శుక్రవారం ఆయన తనిఖీ నిర్వహించారు. సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డితో హోమ్‌లోని సమస్యలు, మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. హోమ్‌లోని బాలలతో ముఖా ముఖి మాట్లాడి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. హోంలోని బాలల్ని క్రమశిక్షణలో పెట్టే బాధ్యత సిబ్బంది తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న సుజనా చౌదరి

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు జన్మదిన సేవా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీనన్నదళం రాష్ట్ర అధ్యక్షులు పోతిన వరప్రకాష్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోతిన శ్రీనివాసరావు, మజ్జి శ్రీనివాసరావు, బెవర అప్పల నర్సయ్య, గూడేల శ్రీనివాసరావు, బాయన అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ప్రజాశక్తి-భవానీపురం: భవానీపురం పరిధిలోని 11 కె.వి.హౌసింగ్ బోర్డు కాలనీ ఫీడర్ లైన్ల మరమ్మత్తులో భాగంగా భవానీపురం ఎంఐజి-2 బ్లాకులు, పోలీస్ స్టేషన్ రోడ్డు, విఎంసి కళ్యాణ మంటపం ఏరియా, హెచ్.ఐ.జి. బ్లాకులు, రిలయన్స్ ఫ్రెష్, హెచ్‌ఆర్‌టి సాయి నిర్మాణ పరిసర ప్రాంతాలు, అమత అపార్ట్‌మెంట్ రోడ్, టీచర్స్ కాలనీ, అప్నా బజార్ రోడ్, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, దర్గా ప్లాట్స్, 450 ఎస్ఎఫ్‌టి బ్లాకుల ప్రాంతాలలో శనివారం ఉదయం 8 నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వి.సుధాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఆదివాసీలకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-వన్‌టౌన్

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీలకు 'గిరిజన గీతశిల్పి' బొండా జగన్మోహనరావు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా అతి పురాతనమైన బొండా జాతి ఆదివాసీలకు సంబంధించిన చిత్రాన్ని ఆయన అందచేశారు. ఈ సందర్భంగా బొండా జగన్మోహనరావు మాట్లాడుతూ నాగరిక ప్రపంచానికి దూరంగా కొండా కోనల్లో బ్రతుకుతున్న ఆదివాసీలకు ప్రభుత్వపరంగా సహాయ సహకారాలను అందచేయాల్సిన అవసరం వుందన్నారు. వారికి కూడా విద్య, వైద్యం తదితర సదుపాయాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. గిరిజనుల జీవనవిధానాన్ని నాగరిక ప్రపంచానికి తెలియచేయాలన్న తపనతోనే తాను గిరిజనుల జీవితాలపై వందలాది చిత్రాలను వేయడం జరిగిందన్నారు. గిరిజనుల పట్ల నాగరిక ప్రపంచం సానుకూల దృక్పధంతో వ్యవహరించాలని ఆయన కోరారు.

కాటేపల్లి నరసింహారావు విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలోని పోలంపల్లి గ్రామంలో కాటేపల్లి నరసింహారావు 35వ వర్ధంతిని గురువారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు విగ్రహాన్ని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నన్నా నాగేశ్వరరావు, చిరుమామిళ్ల హనుమంతరావు, కిలారి విశ్వనాధ్, చిన్ని ఆవిష్కరించారు. అనంతరం నరసింహారావు కుమారుడు కాటేపల్లి క్రాంతికుమార్ అధ్యక్షతన జరిగిన సభలో నాగేశ్వరరావు మాట్లాడుతూ కాటేపల్లి నరసింహారావు పార్టీలో చురుకైన పాత్ర పోషించారని, గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు. మోడీ ప్రభుత్వం వైఫల్యాలను ఒక్క కమ్యూనిస్టు పార్టీ తప్ప ఏ పార్టీ నోరు మెదపడంలేదని అన్నారు. మద్యం, గంజాయి ఏరులై పారుతున్నా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పుల ఊబిలోకి నెట్టబడుతున్నారని చెప్పారు. ఓట్లు, సీట్ల కోసం డబ్బులు వెదజల్లి గెలిచిన తర్వాత ఎలా సంపాదించాలనే ఆలోచన తప్ప ప్రాజెక్టులు, పరిశ్రమలు పెట్టాలని ఆలోచనే లేదన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల కోసం, రైతాంగం కోసం, తన తుది శ్వాస వరకు పోరాడిన వ్యక్తి నరసింహారావు అని అన్నారు. నరసింహారావు సేవలు మరువలేనివన్నారు. టిడిపి నాయకులు కిలారు విశ్వనాధ్ చిన్ని మాట్లాడుతూ 35 సంవత్సరాల క్రితం తండ్రి చనిపోయినా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి స్మరించుకోవడం గొప్ప విషయమని, నరసింహారావు ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతిరావు, సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, చింతకాని ఎంపీపీ తోపూరి పూర్ణయ్య, మండల కమిటీ సభ్యులు బి రాము, కంచర్ల కొండయ్య, పెంటి కోటేశ్వరావు, మల్లెంపాటి వీరభద్రం, కిలారి సూర్యనారాయణ, సామినేని నాగేశ్వరావు, దారెల్లి నాగేశ్వరావు, కిలారి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో విజృంభిస్తున్న విష జ్వరాలు

ప్రజాశక్తి - గన్నవరం : గత వారం రోజులుగా గ్రామాల్లో విష జ్వరాలు విజంభిస్తున్నాయి. గన్నవరం మండలంలో మాదలవారిగూడెం, చనుపల్లివారిగూడెం, తెంపల్లి, గన్నవరం, వి.ఎన్ పురం ఏరియాల్లో విష జ్వరాలు అధికంగా ఉన్నాయి. గత 15 రోజులుగా వర్షాలు పడుతుండడంతో గ్రామాల్లో మురుగు సమస్య తలెత్తింది. అధికారులు సున్నం చల్లిన ఉపయోగముండడం లేదు. దోమలు విపరీతంగా పుట్టుకొస్తున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా దాడులు చేసిజనాలను ఆసుపత్రుల పాల్జేస్తున్నాయి. దోమలపై దండయాత్రలు చేస్తే అవి చావలేదు కదా పెరిగిపోయి జనాలపై దాడులు పెంచాయి. దీంతో ఏ ఇంట్లో చూసినా జ్వరాలతో ఇబ్బ దులు పడుతున్నారు. పల్లెల్లో దోమలు విజంభించడంతో జనాలు రోగాలతో అల్లాడుతున్నారు. పారి శుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండటమే కారణం. చెత్తకాల్వల్లో వేయడం వల్ల మురుగు నిలిచిపోయి దోమలకు విలయంగా మారుతోంది. దీంతో దోమలు పెరిగి జనాలపై దాడులు చేస్తున్నాయి. పంచాయతీ అధికా రులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. గన్నవరం పట్టణంలో కనీసం పాగింగ్ చేయడం లేదంటున్నారు. పట్టణంలోని చెంచులకాలనీ, గౌడపేట, ముస్లింపేట, దళితవాడ తో పాటు శ్రీనగర్ కాలనీలో మురుగు నిలిచిపోతుంది. దోమలకు నిలయంగా మారాయని నివాశితులు తెలిపారు. విష్వరాలు అధికంగా రావడంతో ఆసుపత్రుల్లో రోగులు పెరుగుతున్నారు. మలేరియా, డెంగ్యూ వస్తుందని జనాలు భయపడుతున్నారు. కేసరపల్లిలో డ్రైయిన్లలో పూడికలు తీయడం లేదు. అజ్జంపూడి, బిబిగూడెం, చిన ఆవుటపల్లి, ముస్తాబాద్, సూరంపల్లి పంచాయతీల్లో డ్రైయిన్లు పారడం లేదు. మురుగుతో దోమ లు ఉత్పత్తి పెరిగి విజంభిస్తున్నాయని జనాలు తెలిపారు. ఇప్పటికే జ్వరాలతో బాధలు పడుతున్నామని చెప్పారు. ముస్తాబాద్, గన్నవరం ఆసుపత్రుల్లోజ్వరాల రోగల సంఖ్య పెరుగుతోంది.ముస్తాబాద, గన్నవరం ఆసుపత్రుల్లోజ్వరాల రోగల సంఖ్య పెరుగుతోంది. డెంగ్యూ లాంటిది వస్తే చికిత్సలు చేయడం సాధ్యం కాదని చెబుతున్నారు. విజయవాడ లాంటి ఆసుపత్రికి రోగులను తరలించాల్సి వస్తుందని తెలిపారు. పంచాయతీలో చెత్త, మురుగు శుభ్రం చేసే పరిస్థితి కనిపించడం లేదు. నిధుల్లేక పోవడమే కారణమని అంటున్నారు. మండలంలోని 21 పంచాయ తీల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఈనేపథ్యంలో దోమల నిర్మూలనకు చర్యలు తీసుకోవడానికి అధికారులు ముందుకు రావడం లేదు. మురుగు గోతుల్లో బ్లీచింగ్, కిరోసిన్ చల్లిస్తే దోమలు ఉత్పత్తి ఉండదని అం టున్నారు. గన్నవరంలో వార్డులో రెండు రోజుల కోసారి కూడా చెత్తను తీసుకెళ్లడం లేదని తెలిపారు. ఎ క్కడ చెత్త అక్కడే ఉంటుందని, ఈపరిస్థితుల్లో జనాలు పడుతున్న అవస్థలు వర్ణాతీతంగా ఉన్నాయి. ఇవ ఏటికైనా మండల స్థాయి అధికారులు రంగంలోకి దిగి పారిశుద్ధ మెరుగుదలకు చర్యలు చేపట్టాలని, దోవ ల నియంత్రణకు యుద్ధం ప్రకటించాలని కోరుతున్నారు.

రహదారికి మరమ్మతులు

- 'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి- గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరు సమీపంలోని వంతెన వద్ద ధ్వంసమైన రోడ్డును అధికారులు బాగు చేశారు. గత నెల 13వ తేదీ ప్రజాశక్తి దినపత్రికలో రోడ్డు ధ్వంసం కావడంతో వాహనదారులు భయాందోళన చెందు తున్నారని వార్త ప్రచురితమైంది. దీనితో స్పందించిన అధికారులు ధ్వం సమైన రహదారికి మరమ్మతులు చేపట్టారు. మచిలీపట్నం-గుడివాడ రహ దారిలో ధ్వంసమైన ఈ రహదారిపై వాహనదారు ప్రయాణిం చాలంటే గుండెలు గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఉండేది. మరమ్మతులు చేపట్టడంతో వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పోరాటం

- పలుచోట్ల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో క్విట్ కార్పొరేట్ నిరసనలు

మచిలీపట్నంలో...

బంటుమిల్లిలో..

ప్రజాశక్తి-ఉయ్యూరు : క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉయ్యూరు సెంటర్ టాక్సీ స్టాండ్ వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం చేశారు. రైతు కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలని రైతుల పండిస్తున్న పంట కు గిట్టుబాటు ధర కల్పించాలని రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా ఫలాలు అందించాలని, మున్సిపాలిటీల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పేద ప్రజలకి ఉపాధి హామీ పని దినాలు కల్పించాలని నిరసన కార్యక్రమంలో నినాదాలు చేశారు. రైతు సంఘం నాయకులు అన్నే సుబ్బారావు సిఐటియు నాయకులు పడాల లక్ష్మణరావు, కెసిపి లక్ష్మణరావు ,బి రాజేష్ మహిళా సంఘం ఐద్వాబి .కీర్తి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏ తిరుపతయ్య ఆటో వర్కర్ సీనియర్ నాయకులు తిరువీధుల రమేష్ టాక్సీ వర్కర్స్ యూనియన్ నాయకులు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** బడా కంపెనీల నుండి వ్యవసాయాన్ని కాపాడాలని రైతు సంఘం కష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక రేవతి సెంటర్లో కిసాన్ మోర్చా, ప్రజా సంఘాల ఐక్యవేదిక కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ ధర్నాను ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, సిఐటియు కష్ణాజిల్లా కోశాధికారి బూర. సుబ్రహ్మణ్యం, సిపిఐ జిల్లా నాయకులు మోదుమూడి రామారావు, ఏఐటీయూసీ నాయకులు లింగం పిలుపు, సిఐటియు నాయకులు సిహెచ్ జయ రావు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్, సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.వి. గోపాలరావు, సిఐటియు కంకిపాడు మండల కార్యదర్శి తాడంకి నరేష్, శ్రీనివాస్, ఏఐటియుసి పట్టాల నాయకులు వై ఈశ్వరరావు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎండీ యూనస్, రైతు సంఘం నాయకులు ఈడే రామారావు డి సత్యనారాయణ, ఎల్ఐసి రిటైర్డ్ యూనియన్ నాయకులు పి నాగయ్య తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక చట్టాలకు నిరసనగా రైతులంతా సంఘటీతమై ప్రతిఘ టించాలని కృష్ణాజిల్లా రైతు సంఘం నాయకులు వాకా రామచంద్రరావు పిలుపు నిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో క్విట్ కార్పొరేట్ కార్య క్రమం స్థానిక ప్రధాన కూడలిలో శుక్రవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్, రైతు కూలీ సంఘం నాయకులు ఈపూరి రాంబాబు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు నాయకులు జన్ను జగన్, పరుచూరి జనార్ధన్, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు నంద్యాల ప్రభు , సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా ,వెనిగళ్ళ వసంతరావు,రిటైర్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆదినారాయణ (కెసిపి), బిల్డింగ్ వర్కర్స్ మండల అధ్యక్షులు నేరుసు నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు హనుమాన్ల సురేంద్రనాథ్ బెనర్జీ, మల్లిపెద్ది బోసు, వేమూరు రత్నగిరి ,రైతు కూలి సంఘం జిల్లా నాయకులు , కాంగ్రెస్ నాయకులు మీర్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరంలో ఏపీ రైతు సంఘాలు, కౌలుదారుల సంఘాల ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.వి లక్ష్మణ స్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మాను సరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. మోడీ విధానాల వల్ల వ్యవసాయ రంగానికి తీరని నష్టం కలుగుతుందన్నారు. రైతులను నిలువురా ముంచేసారని మండిపడ్డారు. సిఐటియు జిల్లా నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు మాట్లడుతూ కార్మికులకు బిజెపి ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. రైతు సంఘం గన్నవరం మండల కార్యదర్శి సూరగాని సాంబశివరావు, అవుటపల్లి సాంబయ్య, మల్లంపల్లి ఆంజనేయులు, వై.నరసిం హారావు, తదితరులు పాల్గొన్నారు.

అలాగే క్విట్ ఇండియా స్ఫూర్తితో భారతదేశంలో కార్పొరేట్ సంస్థల దోపిడీని వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం బాపులపాడు మండల అధ్యక్షులు తోట సాంబశివరావు అన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో హనుమాన్‌జంక్షన్‌లో నిరసన నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు బేతా శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కోరం రవి, ముఠా యూనియన్ నాయకులు నాగరాజు, రాము, రాజనాల, మధు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి- ఉంగుటూరు :** ఉంగుటూరు మండల ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వ ర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి వి లక్ష్మణస్వామి, ప్రజా సంఘాల నాయకులు కడవకొల్లు రామరాజు, మాతంగి సంతోష్ కుమార్, బీమవరపు సుబ్బారెడ్డి, మాగంటి సాంబశివరావు, సలీం, పులి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ ఆర్డీవో కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి మాట్లాడారు. సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి రేపాని కొండ, ది కష్ణాజిల్లా ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం గుడివాడ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దూస్, ఉపాధ్యక్షులు బి ఆంజనేయులు, నాయకులు రాజు, బోయిన వీర్రాజు, రెడ్డి నాగరాజు, రెహమాన్, మహదేవ ఆదినారాయణ, కౌలు రైతు సంఘం నాయకులు బొంతు వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు రమేష్, కోరుమిల్లి వెంకటేశ్వరరావుపాల్గొన్నారు. **పామర్రు :** పామర్రులోని ఎన్టీఆర్ సర్కిల్‌లో శుక్రవారం నిరసన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచికర్ల రంగారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఓ. గంగాధర్ ప్రసాద్, జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు శీలం నారాయణరావు, బరిగెల భీమేశ్వ రరావు, ముళ్ళపూడి విల్సన్, లక్ష్మణ సిరికి, వెంకటేశ్వరరావు, కాటూరు నాగభూషణం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు వేము పెదబాబు, రఘు నాథరావు, రాంబాబు, బసవయ్య పాల్గొన్నారు.. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, సిఐటియు నాయకురాలు పరుచూరి ధనశ్రీ , మాజేటి శ్రీనివాసరావు, బంటుమిల్లి మండల రైతు సంఘం అధ్యక్షులు మలిశెట్టి శివరాం ప్రసాద్, బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, గౌరిశెట్టి వెంకటేశ్వ రరావు, గౌరిశెట్టి నారాయణరావు, జన్యావుల కన్నారావు, వెంట్రు పాటి శ్యాంసుందర్, పొదిలి వెంకన్న , వై. రవి, నాగి శెట్టి కష్ణమూర్తి ,నాగిశెట్టి చంద్రశేఖర్, గౌరిశెట్టి బాబురావు పాల్గొన్నారు.

చల్లపల్లిలో...

పామర్రులో...

ఉంగుటూరులో...

గుడివాడలో...

ఉయ్యూరులో...

జంక్షన్‌లో...

'ఆంధ్ర' సౌజన్యంతో మెగా క్యాంప్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: మహేష్‌బాబు దత్తత గ్రామం బుర్రిపాలెంలో శుక్రవారం ఆంధ్ర హాస్పిటల్స్ సౌజన్యంతో మెగా

మల్టీస్పెషాలిటీ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో మెడిసిన్, సర్జరీ, పిల్లల వైద్యులు, ఎముకల వైద్యులు, గుండె జబ్బులు మరియు చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈ క్యాంపులో 155 మందికి ఉచితముగా కన్సల్టేషన్, వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆంధ్ర హాస్పిటల్స్ డైరెక్టర్ , పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పి. వీ. రామారావు మాట్లాడుతూ మహేష్ బాబు పుట్టిన రోజున బుర్రిపాలెంలో ఈ వైద్య శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ శిబిరంలో డాక్టరు ముదసిర్, డాక్టరు సాయి ప్రసాద్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టరు అమర్ మరియు డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఇప్పటివరకు బుర్రిపాలెంలో గత ఐదు సంవత్సరాలలో 41 క్యాంపులు నిర్వహించామని ఈ గ్రామాన్నిఆంధ్ర ప్రదేశ్ లోనే మోడల్ హెల్త్ విల్లేజ్ గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఉన్నామని ఈ సందర్భంగా చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల పెద్ద కాలవ సమీపంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో

ఒక మహిళ మృతిచెందగా మరో నలుగురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదు నుంచి ఏలూరు వెళుతున్న కారు సాయంత్రం కీసర దాటి పెద్ద కాలవ సమీపంలోన రాగానే అదుపు తప్పి డివైడర్ని ఢీకొని ప్రక్కన పొలంలోకి ఫల్టీ కొట్టింది. అటుగా వెళుతున్న వాహనదారులు గాయపడిన వారిని కారులో నుండి బయటకు తీశారు.. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఉషారాణి (50) అక్కడికక్కడే మృతిచెందింది. రాధాదేవి, విజయ్ కుమార్, సంపత్ కుమార్, రఘురాంలకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న హైవే మొబైల్ టీం గాయపడిన వారిని హుటాహుటిన చికిత్స నిమిత్తం 108 లో విజయవాడ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

యుటిఎఫ్ ప్యానల్ అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఈ నెల 11వ తేదీన జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల టీచర్స్ ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలలో యూటీఎఫ్ ప్యానెల్ తరపున పోటీ చేసే అభ్యర్థులను గెలిపించాలని యుటిఎఫ్ జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఒక ప్రకటనలో కోరారు. ఎన్నికల్లో ఎం కృష్ణయ్య, అజ్మీరు శ్రీను, అల్లిక నరసింహారావు, మూర్తి, డి.రత్న ప్రసాద్, వై రవి, .ఎస్.డి.రషీద పోటీ చేస్తున్నారని పేర్కొన్నారు.

మార్కెట్లోకి నిస్సాన్ ఎక్స్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నగర మార్కెట్లోకి కొత్త నిస్సాన్ ఎక్స్ ట్రయల్ కారును నగరంలోని ఎక్స్‌ప్రెస్ నిస్సాన్ షోరూమ్‌లో శు

క్రవారం ఆవిష్కరించారు. షోరూం మేనేజింగ్ డైరెక్టర్ పాములపాటి కిరణ్ మాట్లడుతూ నిస్సాన్ ట్రయల్ కారు అత్యాధునిక ఫీచర్లు కలిగి ఉందని అన్నారు. విసి టర్బో ఇంజన్, 360 డిగ్రీ కెమెరా, ఎలక్ట్రికల్ సన్ రూఫ్, 7 ఎయిర్ బాగ్స్, అల్ వీల్ డిస్క్ బ్రేక్స్ ఉన్నాయని అన్నారు.బుకింగ్ కొరకు 91211 44848 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నందిగామ రూరల్ సిఐగా చవాన్

ప్రజాశక్తి-కంచికచర్ల: నందిగామ రూరల్ సిఐగా డి చవాన్ శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. విజిలెన్స్ విభాగంలో పనిచేస్తున్న చవాన్‌ను ఉన్నతాధికారులు సాధారణ బదిలీల్లో భాగంగా నందిగామ రూరల్ సిఐగా బదిలీ చేశారు. ఇక్కడ పనిచేసిన చంద్రశేఖర్ టాస్కోర్స్‌కు బదిలీ అయ్యారు.

కార్పొరేట్‌ను బహిష్కరిద్దాం... వ్యవసాయాన్ని కాపాడుకుందాం

'క్విట్ కార్పొరేట్-సేవ్ ఇండియా' కార్యక్రమాల్లో నేతలు

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా నిరసనలు హోరెత్తాయి. కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా అఖిల భారత కమిటీల పిలుపు మేరకు 'క్విట్ కార్పొరేట్-సేవ్ ఇండియా' నినాదంతో శుక్రవారం ధర్నాలు, నిరసన ర్యాలీలు చేపట్టారు. దేశ సంపదను లూఠీచేసే కార్పొరేట్ సంస్థలను బహిష్కరిద్దాం.. వ్యవసాయ, కార్మిక రంగాన్ని కాపాడుకుందామని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో దేశంలో కార్పొరేటీకరణను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

కొండపల్లిలో...

ప్రజాశక్తి-విజయవాడ: దేశ సంపదను, సహజ వనరులను కొల్లగొడ్తూ దేశాన్ని పట్టిపీడిస్తున్న బహుళజాతి కంపెనీలను తరిమికొట్టి వ్యవసాయాన్ని కాపాడుకోవాలని రైతు సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరావు రైతాంగానికి పిలుపునిచ్చారు. విజయవాడ లెనిన్ సెంటర్లో శుక్రవారం జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో దేశం నుంచి బ్రిటిష్ పాలకులను తరిమికొట్టాలని ఆగస్టు 9న క్విట్ ఇండియా నిర్వహించామని, ఆ రోజును పురస్కరించుకుని దేశం నుంచి కార్పొరేట్ కంపెనీలను తరిమికొట్టాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని శాసిస్తూ కంపెనీల అనుకూల చట్టాలని ప్రభుత్వాలు మార్చటాన్ని ఆయన తప్పుబట్టారు. పారిశ్రామిక రంగంలో 42 కార్మిక చట్టాలు రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ల విధానాలను తీసుకురావటాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన నాలుగు చట్టాలని రద్దు చేసినప్పటికీ, పరోక్షంగా అదే విధానాలను కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లను రద్దు చేయాలని కోరారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు మాట్లాడుతూ వ్యవసాయాన్ని, రైతాంగాన్ని కాపాడుకునేందుకు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు వరాలు జల్లు కురిపిస్తూ, వ్యవసాయ రంగానికి మొండిచెయ్యి చూపిస్తున్నారని విమర్శించారు. రైతాంగ డిమాండ్లు పరిష్కరించలేని పక్షంలో రాబోయే రోజుల్లో కార్మిక, కర్షకుల నేతత్వంలో పెద్ద ఎత్తున మరో ఉద్యమానికి నాంది పలుకుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు జి.ఈశ్వరయ్య, ఎం.సూర్యనారాయణ, సింహాద్రి ఝాన్సీ, డి హరినాథ్, చుండూరి రంగారావు, మరీదు ప్రసాద్‌బాబు, బసవయ్య, ఎం.హరిబాబు, బుడ్డి రమేష్, కార్మిక సంఘాల నాయకులు ఆర్.రవీంద్రనాథ్, ఎ.వెంకటేశ్వరరావు, జె.కిషోర్‌బాబు, ఎ.రవిచంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోట కళ్యాణ్, ప్రజానాట్యమండలి నాయకులు రంగారెడ్డి, అనిల్, ప్రముఖ స్వతంత్ర సమరయోధులు రాంపల్లి నరసాయమ్మ కుమారుడు రాంపల్లి సూర్యనారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. తొలుత ప్రముఖ స్వతంత్ర సమరయోధులు రాంపల్లి నరసాయమ్మ నిరసన దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఆనాటి క్విట్ ఇండియా పోరాటాల్ని వివరించారు. ఈ నిరసన దీక్ష శిబిరానికి కార్యక్రమం అధ్యక్షులుగా మల్నీడి యలమందరావు, పగడాల ఆంజనేయులు వ్యవహరించారు. **మైలవరం:** మైలవరం సెంటర్లో జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రావూరి రమేష్‌బాబు, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వజ్రాల వెంకటరెడ్డి, రావుల సుబ్బారావు, కాత్రే సంగం మండల అధ్యక్షులు సంధి పాము ఇస్సాక్, సిపిఎం నాయకులు లంక వెంకటేశ్వరరావు, మంద స్వామి, మంద కృష్ణ తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం:** కొండపల్లి పారిశ్రామిక వాడలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాబు, వెంకటేశ్వరరావు, రాంబాబు, పాపారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు. **కంచికచర్ల:** సిఐటియు ఆధ్వర్యంలో కంచికచర్లలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి భూషణం, ప్రేమ్, మాధవ్ తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సిహెచ్ శ్రీనివాస్, మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, ఐద్వా నాయకులు ఎస్ నాగమణి, బూసమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోట కష్ణ, సిఐటియు నాయకులు రామ్ ప్రసాద్, ఆర్.శేషు పాల్గొన్నారు. **ఎ.కొండూరు:** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

జగ్గయ్యపేటలో...

కంచికచర్లలో...

నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు, కౌలు రైతు సంఘం నాయకులు పి.ఆనందరావు, ఎస్.రామకృష్ణారెడ్డి, సిహెచ్.కనకయ్య, యోహాను, పి.సుందరయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు:** తిరువూరు బోసుబొమ్మ బస్టాప్ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేంద్రప్రసాద్, నాయకులు పంతంగి శ్రీనివాసరావు, ఎ.రవి, సప్పిడి సురేష్, సిపిఐ ఏరియా కార్యదర్శి నాగుల్ మీరా, పట్టణ కార్యదర్శి ఎం.ఉదయ్ పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ గాంధీ సెంటర్ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్, కౌలు రైతుల సంఘం జిల్లా నాయకులు జి ఏడుకొండలు, రైతు సంఘం నాయకులు రాయుడి వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు గోపి నాయక్, సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్, బి లాజరు, జి దామోదర్ పాల్గొన్నారు.

నందిగామలో...

తిరువూరులో...


ఎ.కొండూరులో...

అవుట్‌ఫాల్ డ్రెయిన్ నిర్మించాలి : కాశీనాథ్

ప్రజాశక్తి-విజయవాడ: కృష్ణలంక 20, 21 డివిజన్లలోని ప్రజలు మురుగు నీటి బారిన పడకుండా ఔట్‌ఫాల్ డ్రైయిన్ నిర్మాణాన్ని చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అన్నారు. కృష్ణానది వరద కారణంగా 20, 21 డివిజన్‌ల పరిధిలో నిర్మించిన రిటైనింగ్ వాల్ నుంచి సీఫేజ్ వస్తూ...ఇళ్లల్లో మురుగునీరు నిలబడి శానిటేషన్ అధ్వాన్నంగా తయారయిన నేపథ్యంలో సిపిఎం నాయకులు శుక్రవారం పర్యటించి, అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాశీనాద్ మాట్లాడుతూ... ప్రధానంగా రిటైనింగ్ వాల్ వెంబడి ఔట్‌ఫాల్ డ్రైయినేజి వ్యవస్త లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని పలు సార్లు అధికారుల దృష్టికి తీసుకొస్తున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. రిటైనింగ్ వాల్ వెంబడి తక్షనమే ఔట్‌ఫాల్ డ్రైయిన్ నిర్మాణం చేపట్టి, పూర్తి చేయాలని లేనట్లయితే ఆందోళన చేయాల్సి వస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి రమణ, శివాజి, నాగరాజు, కె నాగరాజు, కోటి తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్యను పరిశీలిస్తున్న కాశీనాథ్

ఆదాయ వనరులు పెంచుకోవాలి

ప్రజాశక్తి-తిరువూరు: గ్రామ పంచాయతీలు స్వయం సమృద్ధి సాధించడానికి అవసరమైన ఆదాయ వనరులు పెంపొందించుకోవాలని తిరువూరు మండల పరిషత్ అధ్యక్షురాలు గద్దల భారతి సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం మండలంలోని గ్రామ పంచాయతీ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు పంచా యతీల అభివృద్ధి ప్రణాళికలు, పరిపాలనపై శిక్షణ తరగతులు ఆమె ప్రారంభించారు. ఎంపీడీవో నాగేశ్వరరావు, ఈవోపీఆర్డీ బండి వెంకటరత్నం రిసోర్స్ పర్సన్స్ స్వామి నాయక్ పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు.

తిరువూరు సిఐగా హరిబాబు

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు సిఐగా కె.హరిబాబు శుక్రవారం బాధ్యతలు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇప్పటి వరకు సిఐగా పనిచేసిన నబి చిలకలపూడి సర్కిల్‌కు బదిలీ అయ్యారు.

తెంపల్లి ప్రజల కష్టాలు తీరెదెప్పుడో...

- చినుకుపడితే రోడ్లన్నీ చిత్తడే..

వరదనీటిలో నడుస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం మండలం తెంపల్లి నుండి బల్లిపర్రు వెళ్లే రహదారి చినుకు పడితే ఎర్ర బురదగా మారు తోంది. రోడ్డంతా పల్లంగా ఉండటంతో నీరు నిలిచిపో తుంది. మురు గు నీళ్లలో నడిచేం దుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్లు బాగు చేయాలని జనాలు కోరుతున్నా పట్టించుకునే నాథుడు లేరు. ఎంత కాలం ఈవిధంగా కష్టాలతో ప్రయాణం చేయాలని బల్లిపర్రు వాసులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీతో నిధులు లేని కారణంగా పనులు చే యడం లేదని ప్రజాప్రతినిధులు చెబు తున్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ స్పందించి ఈ గ్రామంలో రోడ్ల అభివద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

శివకోటికి నివాళి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు, టిడిపి నాయకులు శివకోటి రాజేంద్ర ప్రసాద్ పార్థివదేహానికి మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకష్ణ పూలమాలను వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రామకృష్ణ స్వర్ణ కారుల సంక్షేమం కోసం శివకోటి చేసిన సేవలను కొనయాడారు. జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాష్ట్ర స్వర్ణకార సంఘం నాయకులు గడ్డంరాజు,8.వడివిజన్ జనసేన టిడిపి ఇన్చార్జులు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కర్రి మహేష్, రవీంద్ర కుమార్ పాల్గొన్నారు.

యానాదుల కాలనీల్లో కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ప్రపంచ ఆదివాసి దినో త్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శు క్రవారం స్థానిక 49వ డివిజన్ నారాయణపురం, 22వ డివిజన్ ముస్తాఖాన్ పేట యానాదుల కాలనీలలో ఆకస్మికంగా పర్యటించి వారి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఇప్పటికీ వారికి జనన ధ్రుపత్రాలు, ఆధార్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారితో దరఖాస్తు చేయించి జనన ధ్రువపత్రాలు, ఆధార్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు జారీకి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం గిరిజనులకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు సౌకర్యం కల్పిస్తున్నదని, అయితే 200 యూ నిట్లు దాటితే మొత్తం యూనిట్లకు బిల్లు చెల్లించవలసి వస్తున్నదని, అలాంటివారీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

పోషకాహార కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శు క్రవారం బందరు మండలం ఎంపీడీవో కార్యాలయంలో ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ ఆర్థిక సౌజన్యంతో, కారుణ్య రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో క్షయ వ్యాధి గ్రస్తులకు పోషకాహార కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ క్షయ వ్యాధి వల్ల ఎవరు మరణించకూడదని, క్షయ నివారణకై ప్రభుత్వపరంగా ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ కార్యక్రమం కింద క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించి తగిన చికిత్స అందించడంతోపాటు న్యూట్రిషన్ ఫుడ్ అందిస్తు న్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 50 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు మూడు నెలలకు సరిపడా న్యూట్రిషన్ ఫుడ్ కిట్స్ అందించేందుకు ముత్తూట్ ఫైనాన్స్ సి ఎస్ ఆర్ క్రింద ముందుకు రావడం అభినందనీయం అన్నారు.

కిట్లు పంపిణీ చేస్తున్న మంత్రి

ఈ కార్యక్రమంలో అదనపు డిఎంహెచ్వో (టీబి కంట్రోల్) డాక్టర్ ఏ వెంకట్రావు, ముత్తూట్ ఫైనాన్స్ సి ఎస్ ఆర్ మేనేజర్ లక్ష్మీనారాయణ స్వామి, కారుణ్య రూరల్ డెవలప్మెంట్ ఎన్జీవో ప్రెసిడెంట్ టి మధుసూదన్ రావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ బాబా ప్రసాద్ పాల్గొన్నారు.

లాజిస్టిక్ పార్కుల అభివృద్ధికి స్థలాలు గుర్తించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కుల అభివృద్ధి పరచుటకు అవసరమైన స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శు క్రవారం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి భూముల లభ్యతను సమీక్షించారు.రేఖ చిత్రపటాల ద్వారా భూములను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమరావతి నుండి చేపట్టిన ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) సమీపంలో మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు అభివద్ధి కోసం 120 నుంచి 150 ఎకరాల ప్రభుత్వ భూములు అవసరం ఉందని అందుకోసం భూములను గుర్తించి కేటాయించాలని ఆదేశించిందన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర ముఖ్యమంత్రి నేరుగా చూస్తున్న అత్యంత ప్రాధాన్యత కార్యక్రమన్నారు. వినియోగదారులకు అవసరమైన వస్తువులు సేవలు అందించేందుకు ఈ పార్కులు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. తద్వారా పెట్టుబడులు విశేషంగా ఆకర్షించి రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి, ఆర్థిక పురోభివద్ధి సాధించవచ్చన్నారు. తాత్కాలిక అలైన్మెంట్ ప్రకారం అమరావతి నుండి ఔటర్ రింగ్ రోడ్డు గన్నవరం మండలంలోని బల్లిపర్రు, సగ్గురుమని, కంకిపాడులో మండలంలోని దావులూరు, కోలవెన్ను, మారేడుమాక, నెప్పల్లి, తోట్లవల్లూరు మండలంలోని బొడ్డపాడు, చిన్న పులిపాక, నార్త్,సౌత్ వల్లూరు గ్రామాల్లో రాబోతుం దన్నారు. ఆ గ్రామాల్లో పార్కులను ఏర్పాటు చేసేందుకు భవిష్యత్తు అవసరాలను దష్టిలో ఉంచుకుని అను కూలమైన భూములను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ శ్రీదేవి, గుడివాడ ఉయ్యూ రు ఆర్డీవోలు పి పద్మావతి , డి రాజు తహసీల్దారులు శివయ్య భావనారాయణ, డీటీలు వీఆర్వోలు పాల్గొన్నారు.

ఎడ్లలంక సమస్యకు శాశ్వత పరిష్కారం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎడ్లలంక రక్షణకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ హామీ ఇచ్చారు. కష్ణా నదికి వరదలు వస్తున్న నేపథ్యంలో అవనిగడ్డ మండలం ఎడ్ల లంక గ్రామానికి రాకపోకలు నిలిచిపోవడంతో శు క్రవారం పాత ఎడ్ల లంక వద్ద నుంచి కష్ణా నది ప్రవాహాన్ని బుద్ధ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ కష్ణా నది వరదల ప్రవాహ వేగానికి గతంలో నిర్మించిన కాజ్వే కొట్టుకుపోవడంతో వరదలు వచ్చిన ప్రతిసారి ఎడ్ల లంకకు రాకపోకలు నిలిచిపోతున్నాయన్నారు. ఈసారి వచ్చిన వరదలకు ఇటీవల ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక మార్గం కూడా కొట్టుకుపోవడంతో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎడ్ల లంక వాసుల రాకపోకల కోసం ప్రత్యేక పడవలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కష్ణానదికి మూడు పాయింట్ ఒకటి సున్నా లక్షల క్యూసెక్కుల క్యూసెక్కుల నీరు విడుదలవుతున్న నేపథ్యంలో ఎడ్ల లంక వద్ద అధికార యంత్రాంగం నిత్యం అప్రమత్తంగా ఉంటున్నట్లు

తెలిపారు. ఎడ్లలంక సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు కషి చేస్తున్నట్లు తెలిపారు. ఎడ్ల లంక వంతెన నిర్మాణానికి అంచనాలు రూపొందించామని, త్వరలో నిధులు మంజూరు అవుతాయన్నారు. అనంతరం ఎడ్ల లంక వాసుల కోసం పాత ఎడ్లంక వద్ద ఏర్పాటు చేసిన సురక్షిత పడవ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు.

అంబేద్కర్ శిలాఫలకం ధ్వంసంపై నిరసన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గత రాత్రి విజయవాడలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వన శిలాఫలకాన్ని తెలుగుదేశం పార్టీ దుండగులు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ నిడమా నూరులో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు శీలం రంగారావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానంతో గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రంలో అభివద్ధి సంక్షేమ పరిపాలన చేస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు. ఈ దుశ్చర్య పట్ల ప్రజాస్వామ్యవాదులు అందరూ తీవ్రంగా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్త ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా రాష్ట్రంలో ప్రజలు బయటకు రాకుండా, ప్రశ్నించకుండా హింసాత్మక చర్యల ద్వారా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రజల్ని భయపె డుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండలం జడ్పిటిసి సువర్ణ రాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రామిశెట్టి వెంకటేశ్వరరావు, రామవరపాడు పార్టీ అధ్యక్షులు సమ్మెట సాంబశివరావు, ప్రసాదంపాడు ఎంపీటీసీ దూరు రత్నం, బొగవరపు రాజేంద్రప్రసాద్, బత్తుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో

ప్రజాశక్తి-అవనిగడ్డ : విజయవాడలోని పిడబ్ల్యుడి గ్రౌండ్లో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఎదుట ఉన్న శిలాఫలకాన్ని విధ్వంసం చేయడం పట్ల జై భీమ్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. శుక్రవారం అవనిగడ్డ లోని సీతయ లంక వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సముద్రాల అంబేద్కర్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు లుక్కా పిచ్చయ్య, మత్స్యకారుల సంఘం నాయకులు కోలా బాలాజీ వర్మ, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు గో రుముచ్చు రవి పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న నాయకులు

అశ్వినికుమార్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అల్లుడు శీలం అశ్విని కుమార్ పుట్టినరోజు వేడుకలు అవనిగడ్డ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండలి అభిమానుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అవనిగడ్డ రాజీవ్ సెంటర్ బస్టాండ్ వద్ద ఆంజనేయ స్వామి గుడి సమీపంలో యాచకులు, రిక్షా కార్మికులు, అనాధల కు షిరిడి సాయి అన్నప్రసాద కార్యక్రమ నిర్వాహకులు చిట్టా ప్రసాద్ పర్యవేక్షణలో ఆహార పొట్లాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, టిడిపి నాయకులు బండే రాఘవ, మండలి రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

ప్రజారోగ్య సంరక్షణకు బిపిహెచ్యులు ఉపయోగం : యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్జంక్షన్) : ప్రజల ఆరోగ్య సంరక్షణకు బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్ (బిపిహెచ్యు) ఉపయోగపడతాయని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. మండల కేంద్రమైన బాపులపాడు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూ.50 లక్షల ఖర్చుతో నూతనంగా ఏర్పాటు చేయనున్న బిపిహెచ్యుకు శుక్రవారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 22 రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బిపిహెచ్యులు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. ఈ కేంద్రంలో రక్త, మూత్ర, కళ్ళే పరీక్షలతోపాటు, ఇతరత్ర వైద్య పరీక్షలు నిర్వహించేలా అదునాతన లేబరేటరీ ఏర్పాటు చేయడంతో పాటు, కీటక శాస్త్రవేత్త ను, పరీక్షలు నిర్వహించేందుకు సరిపడా సిబ్బందిని నియమిస్తారన్నారు. ఈ కేంద్రంలో ప్రజల ఆరోగ్య రికార్డులను కంప్యూటరీకరించి వాటిని భద్రపరుస్తారని తెలిపారు. తద్వారా రోగులు ఏ వైద్యశాలకు వెళ్లినా కంప్యూటర్లలో రికార్డులు చూసుకుని చికిత్స పొందేందుకు వీలు కలుగుతుందని వివరించారు. ఈకార్యక్రమంలో నాయకులు దయాల రాజేశ్వరరావు, సుంకర బోస్, వేములపల్లి శ్రీనివాసరావు, వేగిరెడ్డి పాపారావు,అట్లూరి శ్రీను, దుట్టా శ్రీమన్నారాయణ పాల్గొన్నారు

జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడలో సూపర్స్టార్ ఘట్టమనేని మహేష్బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. శుక్రవారం స్థానిక నెహ్రూచౌక్ సమీపంలోని చౌదరి ఎలక్ట్రికల్స్ వద్ద మహేష్ ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు పంతగాని సురేష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన నాయకులు సందు పవన్, వైసిపి నాయకుడు ఘంటా శ్రీను, రాధారంగా మిత్రమండలి అధ్యక్షుడు వడ్డే గిరి, కర్రే నానిలు పాల్గొని మహేష్బాబు జన్మదిన కేక్ను కట్ చేశారు. అనంతరం ఆసుపత్రిలో భోజనం, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాన్స్ దూకుడు రాజేష్, వేముల శేఖర్, అనీల్, సునీల్, అబ్బూరి పాండురంగరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-పెడన : శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె వి హెచ్ రామారావు అధ్యక్షతన శుక్రవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కే ప్రసాద్ ప్రసంగించారు. కళాశాల అధ్యాపకులు పేరిశెట్టి నాగ రవి, సైదా, రూపానాగశ్రీ , శ్రీనుబాబు, వెంకన్న, నిరంజన్ గంగాధర్, రాజ్యలక్ష్మి , దుర్గ, రాజ్యలక్ష్మి, మధులత, విజయ్, ఉదయభాస్కర్, గిరి తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాడాలి

ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-మైలవరం: కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం నష్టదాయకమని, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు పిలుపునిచ్చారు. జీవో 77ను రద్దు చేయాలని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల పాటు జరగనునున్న ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా ప్లీనరీ సమావేశాలు శుక్రవారం మైలవరంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక వీవీఆర్ జూనియర్ కళాశాల నుండి నూజివీడు రోడ్డు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ గ్రంథాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గోపినాయక్ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సభలో లక్ష్మణరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 77ను వెంటనే రద్దు చేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ ఇవ్వాలని, యూనివర్సిటీలో ఐదు వేలకు పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.

సభలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి లక్ష్మణరావు

ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయాలని, సంక్షేమ హాస్టల్ లో సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. ఉద్యమాలు చేయడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డిగ్రీ లో అడ్మిషన్ ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలని, అడ్మిషన్ ప్రక్రియ వేగవంతం చేసి తరగతులు నిర్వహించాలని, హనర్స్ డిగ్రీ విధానాన్ని రద్దు చేయాలనీ అన్నారు. సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు గోపాల్, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు సిహెచ్.సుధాకర్ ఎస్ఎఫ్ఐ మండల నాయకులు చరణ్, మధు, ఊహనబి, భావన, మధు, మయాంక్ పాల్గొన్నారు.

సాఫ్ట్ టెన్నిస్‌లో రేవంత్ ప్రతిభ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: మొఘల్ రాజపురంలోని శారద విద్యాసంస్థల విద్యార్థి ఎం.రేవంత్ అంతర్ జిల్లాల సాఫ్ట్ టెన్నిస్ చాంపియన్షిప్ నందు ద్వితీయ స్థానం సాధించారని శారద విద్యాసంస్థలు జనరల్ మేనేజర్ జి.వి.రావు తెలిపారు. సంస్థ కార్యాలయంలో శుక్రవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ ఈ నెల 4, 5 తేదీలలో నగరంలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నందుజరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో తమ విద్యార్థి రేవంత్ అత్యంత ప్రతిభ కనబరచి ద్వితీయ స్థానం సాధించారని తెలిపారు. తమ విద్యా సంస్థ విద్యతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.తమ విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనపరచటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా రేవంత్ ని శారద విద్యాసంస్థలు మేనేజింగ్ డైరెక్టర్ వై. శారద దేవి, ఇతర అధ్యాపక సిబ్బంది అభినందించారు.



బైక్ దొంగల అరెస్టు

ప్రజాశక్తి-వీరులపాడు: మండలంలోని జుజ్జూరు, అల్లూరు గ్రామానికి చెందిన బాలురు చెడు వ్యసనానికి బానిసై దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఇంటి ముందు ఆగి ఉన్న బైక్‌లను దొంగలించి వాటిని వేరే ప్రాంతాల్లో అమ్ముతున్నాడు. బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు ఇద్దరు మైనర్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి తొమ్మిది ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి రవికిరణ్ తెలిపారు. ద్విచక్ర వాహనాలు స్వాధీన పరుచుకోవడంలో వీరులపాడు ఎస్సై మహాలక్ష్మినుడు డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కానిస్టేబుళ్లకు నగదు రివార్డు అందజేశారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని రామచంద్రునిపేట గ్రామ శివారులో అప్పలనరసాపురం వెళ్లే మార్గంలో గల పాత పోలీస్ చెక్‌పోస్ట్ వద్ద జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. అనుమంచిపల్లి ఇసుక స్టాక్ యార్డ్ నుండి జగ్గయ్యపేట మండలం సరిహద్దు గ్రామం రామచంద్రునిపేట పేరు మీదన బిల్లు తీసుకొని తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని అప్పల నరసాపురం గ్రామానికి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు సీజ్ చేసినట్లు జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఎస్ మణికంఠరెడ్డి తెలిపారు. ట్రాక్టర్‌ను చిల్లకల్లు పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆదివాసీ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మైలవరం: ఆదివాసీలుగా పిలవబడే గిరిజన తెగలకు చెందిన వారు ప్రకృతిని ఆరాధిస్తారని, ప్రకృతి ప్రేమికులుగా పిలవబడతారని స్థానిక లీలావతి గిరిజన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడత లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. స్థానిక లీలావతి పాఠశాలలో అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గిరిజన సంప్రదాయం ప్రకారం వస్త్రాలు ధరించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి జంజనం రాధాకుమారి తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకను శుక్రవారం జగ్గయ్యపేట లైమ్‌స్టోన్ మైన్స్ వద్ద విఎస్‌పి ఎస్సీ, ఎస్టి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.రామచంద్ర నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంఛార్జి మైన్స్ నాగరాజు, ఉద్యోగులు పి.సర్వేశ్వరరావు, శ్రవణ్‌కుమార్, కిరణ్‌కుమార్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కరువు

ప్రజాశక్తి-తిరువూరు: రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ లేదని వైసీపీ తిరువూరు నియోజకవర్గ ఇంచార్జ్ నల్లగట్ల స్వామిదాస్ ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, కూటమి ప్రభుత్వం గురువారం రాత్రి విజయవాడ నడిబొడ్డున ఉన్న అంబేద్కర్ విగ్రహ శిలాఫలకాన్ని సుత్తులతో, ఇతర పరికరాలతో దాడి చేయటాన్ని ఖండిస్తూ తిరువూరు బోసుబొమ్మ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి శుక్రవారం నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి స్వామిదాస్ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు చలమాల సత్యనారాయణ, నగర పంచాయతీ చైర్ పర్సన్ జి.కస్తూరిబాయి, మాజీ జెడ్పిటిసి చైర్పర్సన్ నల్లగట్ల సుధారాణి పాల్గొన్నారు. **విస్సన్నపేట:** స్థానిక వైసిపి నాయకులు అంబేద్కర్, బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహనికి పాలాభిషేకం చేశారు. **గంపలగూడెం:** స్థానిక బిఆర్ అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్ కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సభ్యుడు కోట శామ్యూల్, సీనియర్ నాయకులు చెన్నుపాటి శేషగిరిరావు, టౌన్ పార్టీ అధ్యక్షుడు కే నరసింహారావు, అల్లు కృష్ణారెడ్డి, కామసాని శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

తిరువూరులో నిరసన

బజాజ్ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

పాయకాపురంలోని కరెంట్ ఆఫీసు ఎదురుగా నూతన బజాజ్ షోరూంను నార్త్ జోన్ ఎసిపి రాజారావు శుక్రవారం ప్రారంభించారు. వరుణ్ మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. వి.సత్యనారాయణ మాట్లాడుతూ నున్న పరిసర ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలకు సంబంధించి వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించినట్లు తెలిపారు. అత్యాధునిక టూ వీలర్ ను కూడా ప్రారంభించి నట్లు తెలిపారు. నూతన శాఖ ప్రారంభమైందన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వత్సవాయి: పేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన దివ్వెల భరత్ బీటెక్ థర్డ్ ఇయర్ చదువు నిమిత్తం ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం తొలి అధ్యక్షుడు పొట్టి శ్రీరాములు సేవా ట్రస్ట్ చైర్మన్ బొగ్గవరపు వెంకట రాజారావు పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి యార్ర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అక్రమ వాడకం నేరం

ప్రజాశక్తి-మైలవరం: జి.కొండూరు మండలంలోని 22 గ్రామపంచాయతీలో శుక్రవారం విద్యుత్ సిబ్బంది, అధికారులు కలిసి అక్రమంగా విద్యుత్‌ను వినియోగిస్తున్న వారి నుండి రూ.8.60 లక్షలు జరిమానా విధించినట్లు ట్రాన్స్కో విజిలెన్స్ డిఈ కమలకుమారి, విజయవాడ రూరల్ శ్రీనివాసరావులు తెలిపారు. శుక్రవారం ఇన్సెంటివ్ ఇన్స్పెక్షన్ కార్యక్రమం నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం డివిజన్ పరిధిలో జరిగింది. ఈ సందర్భంగా కమల కుమారి మాట్లాడుతూ జి కొండూరు మండలంలో అక్రమంగా విద్యుత్ వాడుతున్న 331 మందిని గుర్తించామని, వారి వద్ద నుంచి జరిమానా వసూలు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఏడిఈ సుధాకర్, జగ్గయ్యపేట జె శ్రీనివాసరావు, నందిగామ రమేష్‌బాబు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-గంపలగూడెం

గ్రామాల్లో అంతర్గత రహదారుల డ్రైనేజీలు పరిశుభ్రతతోనే ప్రజా ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని స్థానిక ఈవో అండ్ పిఆర్‌డి ఆంగ్‌స్ట్రామ్ తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ఆయన మాట్లాడుతూ సాలిడ్ వెల్త్ ప్రోగ్రాం, పారిశుధ్యంపై క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను లేవనెత్తారు. అందుకు కార్యదర్శులు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు.

ప్రజా హితమే లక్ష్యంగా సర్వోదయ మండల్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ప్రజా హితమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండల్ కృషి చేస్తోందని ఆ సంస్థ రాష్ట్ర ప్రెసిడెంట్ ఎన్.రాంబాబు నాయుడు అన్నారు. గాంధీనగర్ కందుకూరి కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన సమావేశంలో సంస్థ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్. రాంబాబు నాయుడు, ఉపాధ్యక్షులుగా వల్లూరు లత, ఎ. రవితేజ, కె. వరప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా డి. దీనబంధు, కోశాధికారిగా వై. సురేష్ బాబు, సహాయ కార్యదర్శులుగా డి. ఆశాజ్యోతి, పి.వి.ఎస్.ఎన్. ప్రసాద్, ఎం. రాజేంద్రప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా జి. రవికుమార్, గంగవరపు ప్రదీప్ దాస్, వై. సత్యేంద్ర రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్. రాంబాబు నాయుడు మాట్లాడుతూ, జాతిపిత మహాత్మా గాంధీజీ భావాలకు ప్రతిబింబంగా, ప్రేమైక జీవన విధానంతో అఖండ భారతావనిలో శాంతి ఫరిడ విల్లాలన్నదే లక్ష్యంతో, గాంధీజీ పిలుపు మేరకు ఆచార్య వినోభావే సర్వసేవా సంఘ్, అఖిల భారత సర్వోదయ మండల్ లను ప్రారంభించారని అన్నారు. ఎన్నో త్యాగాలతో సంపాదించుకున్న సర్వ స్వాతంత్ర్యాన్ని భారతీయులందరూ తమ స్వరాజ్యంగా ధరించుకొని, దీని యొక్క స్వేచ్ఛా ఫలాలను అందరూ సమానంగా అనుభవించాలన్న ఏకైక లక్ష్యంతో సర్వ సేవా సంఘ్ అనుబంధ సంస్థగా ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండల్ ఏర్పాటైందని తెలిపారు. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రజాహితం కోసం ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండల్ పనిచేస్తుందని వెల్లడించారు. నూతన కమిటీ కమిటీ తన ముందున్న లక్ష్యాలను ఛేదించుకుంటూ, ఆచార్య వినోభావే ప్రారంభించిన భూదాన్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతుందని సర్వ సేవా సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ మహ్మద్ హుస్సేన్ ఫరీద్ షేక్ తెలిపారు. తెలంగాణ సర్వోదయ్ మండల్ ప్రెసిడెంట్ ఆర్. శంకర్ నాయక్ మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు, నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలను అందేలా కృషి చేస్తామన్నారు.

పాఠశాల రికార్డులు తనిఖీ

ప్రజాశక్తి-కంచికచర్ల

కంచికచర్ల మండలం గొట్టుముక్కలలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ బి.బాలాజీ శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాలలో ఆయా తరగతి గదులకు వెళ్లి విద్యాబోధన తీరును పరిశీలించారు. నలుగురు ఉపాధ్యాయులకు ఇద్దరు మాత్రమే హాజరుకావటంతో ఉపాధ్యాయుల హాజరుపట్టీని పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలుతీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సకాలంలో విధులకు హాజరై, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో తరగతులు నిర్వహించాలని సూచించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.